www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 25 మార్చి 2023
5
అన్నమయ్య



గ్రూప్-1 పరీక్షలకు గడువు పెంచాలి

రాయచోటి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం ఇచ్చిన 85 రోజుల సమయం సరిపోదు, మరో 3 నెలల అదనపు సమయం ఇవ్వాలని లేనియెడల రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఏపీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఎఐఎసిబి రాష్ట్ర కన్వీనర్ జయవర్ధన్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు ఉపాధ్యక్షులు కటారి శివ డిమాండ్ చేశారు. శుక్రవారం రాయచోటిలోని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు ప్రిపరేషన్ కోసం కేవలం 85 రోజులే ఇచ్చారని, ఏడు పేపర్లు ప్రిపేర్ కావడానికి ఈ సమయం చాలదని పేర్కొన్నారు. మెయిన్స్ పరీక్షకు అన్ని అంశాలలో అవసరమైన లోతైన జ్ఞానం, లోతైన విశ్లేషణ చేసేందుకు ఈ మూడు నెలల సమయం సరిపోదని వివరించారు. మెయిన్స్ పరీక్షకు మరో మూడు నెలల అదనపు సమయం పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తవారితోపాటు, ఉద్యోగాలు చేసుకుని గ్రూప్-1 రాసేవారికి ఈ అదనపు సమయం ప్రిపేర్ కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

- ధర్నాలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు



డిఎంహెచ్ఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశాలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్ర మంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలకు, శిశువులకు, ఆరోగ్య సేవలు అందించడంలో ఎనలేని కృషి చేస్తున్నా, వీరి సంక్షేమం ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. సచివాలయాలకు ఆశాల్ని మ్యాపింగ్ చేసే క్రమంలో పని భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రకరకాల సర్వేల పేరుతో, సంవత్సరానికి 30 రికార్డులు రాయిస్తున్నారని, వీటి నిర్వహణకు అయ్యే ఖర్చు ఆశా వర్కర్లే భరించాల్సి వస్తుందని ఆయన వాపోయారు. వ్యాక్సిన్ క్యారియర్లు, మందులు పిహెచ్‌సి నుండి తీసుకురావాల్సిన బాధ్యత ఆశా వర్కర్లదే అని అధికారులు చెప్పడం వల్ల, వచ్చే వేతనంలో సగం రవాణా ఛార్జీలకు ఖర్చవుతుందని తెలిపారు. ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింపజేయడం లేదని వాపోయారు. చివరికి భర్త చనిపోతే ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్ కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం.జయమ్మ మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి, లెప్రసీ సర్వేలు, ఆన్‌లైన్ చేసే పని ఆశా వర్కర్లది కాకపోయినా వారిత చేయించడం దారుణమని వాపోయారు. స్మార్ట్ ఫోన్లు నాణ్యమైనవి ఇవ్వకపోవడంతో అవి పని చేయట్లేదని చెప్పారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర ఆశాలకు మద్దతు తెలియజేశారు. అనంతరం డిఎంహెచ్ఒ కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, ఆశాలకు సంబం ధం లేని పనులు చేయక్కరలేదని, సేకరించిన శాంపిల్స్ ఆశాలు పిహెచ్‌సిలకు అప్పగించవసరం లేదని, వైఎస్ఆర్ క్లినిక్‌లకు అప్పగిస్తే సరిపోతుందని తెలి పారు. ఆశాలకు సంబంధం లేని పనులు అప్పగించవద్దని వైద్య ఆరోగ్య సిబ్బం దికి ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి యూనియన్ నాయకత్వంతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రమామణి, సుహాసిని, సుజాత, నిర్మల, లక్ష్మీప్రసన్న, అమరావతి, రేణుక, అరుణ, రమాదేవి పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ జిల్లాలో తొమ్మిది కొత్త బ్యాంకు శాఖలను ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని, అందులో ఆర్‌బిఐ నుంచి మూడు కొత్త బ్యాంకులకు అప్రూవల్ ఇచ్చారని, మిగిలిన 6 పెండింగ్‌లో ఉన్నాయిని, వాటిని త్వరగా క్లియర్ చేయాలని ఆర్‌బిఐ అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్నమయ్య జిల్లా ఆర్థిక అభివృద్ధి వైపు పరుగులు తీసేలా బ్యాంకర్లు ఆర్థిక చేయూతనందించాలని చెప్పారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడిన నేపథ్యంలో వ్యవసాయ ఆధారిత కంపెనీల ఏర్పాటుకు సహకరిం చాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో పండిస్తున్న పంటలు నిల్వచేసుకోవడానికి అవసరమైన గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేయాలన్నారు . స్వయం సహాయక సంఘాలలోని పొదుపు మహిళల జీవనోపాధివృద్ధికి తోడ్పాటు నివ్వాలని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు బ్యాంకర్లు సహకరించాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను మంజూరు చేసి, గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల మంజూరు, డిసెంబరు వరకు సాధించిన ప్రగతిపై శాఖలవారీగా సమీక్షించారు. అర్హత ఉన్నవారికి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. పరిశ్రమల శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా, ఉద్యానశాఖ, వ్యవసాయం తదితర శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన రుణాలపైన, పథకాలపైనా, బ్యాంకుల వారీగా సమీక్షించారు. జగనన్న తోడు పథకం క్రింద చిరువ్యాపారులకు ఇస్తున్న రుణాలపై దృష్టి పెట్టాలని, అధిక సంఖ్యలో వీటిని మంజూరుచేసి ఆదుకోవాలని సూచించారు. స్టాండ్ ఆఫ్ ఇండియాలో ప్రతి బ్యాంక్ రెండు రుణాలు మంజూరు చేయాలన్నారు. దరఖాస్తును పరిశీలించి, అవసరమైతే యూనిట్ స్థాపించే ప్రదేశాన్ని కూడా సందర్శించాలని సూచించారు. డిఆర్‌డిఎ మెప్మా ద్వారా మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. సమయం తక్కువగానే ఉన్నప్పటికీ, ఈ నెలాఖరులోగా బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎల్డీఎం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో రూ.9381 కోట్ల నిధులు వెచ్చించాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.14120 కోట్లు వెచ్చించారన్నారు. ప్రాధాన్యత రంగాల వృద్ధిలో 140 శాతానికి చేరుకున్నారని కలెక్టర్‌కు వివరించారు. వ్యవసాయ రంగానికి ఇప్పటివరకు 158 శాతం రుణ సదుపాయం కల్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జడ్‌ఎం నాగరాజు, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, యూబిఐ ఆర్ఎం భాస్కర్, సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం జిఎంవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఏప్రిల్ 30 లోపు హద్దు రాళ్లను పాతాలి : 'గిరీష'

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో రీసర్వే పూర్తి చేసిన గ్రామాలు, మండలాలలో ఏప్రిల్ 30లోపు హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలని కలెక్టర్ గిరీష పి.ఎస్, తహశీల్దార్‌ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో వివిధ అంశాలపై తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇప్పటికే సర్వే పూర్తయిన గ్రామాలు, మండలాలలో వెంటనే హద్దురాళ్లను పాతించే కార్యక్రమం మొదలు పెట్టాలని, కనీసం రోజుకు 50 రాళ్లను పాతే విధంగా కృషి చేయాలని సూచించారు. ఆర్‌డిఒలు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించాలన్నారు. మండలంలో డ్రోన్ ఫ్లై ఎక్కడెక్కడ జరుగుతోంది, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను సరిగా చెక్ చేయాలని చెప్పారు. 22ఎ, ఖాతా సంఖ్యలను పక్కాగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. 22ఎ లేయర్ పూర్తి చేయడానికి ముందే క్లరికల్ తప్పులను సరిదిద్దుకోవాలని చెప్పారు. రీ సర్వేకు సంబంధించి తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో తరచూ పర్యటనలు నిర్వహించాలని, సర్వే పనుల పూర్తికి మండల సర్వేయర్లను వినియోగించుకోవాలన్నారు. ఎక్కడైనా మండల సర్వేయర్లు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే చర్యలు తీసుకొని తనకు నివేదిక పంపించాలని తెలిపారు. మండలాలలో ఇప్పటికే గుర్తించిన అసైన్‌మెంట్ భూములకు అర్హులను గుర్తించాలన్నారు. మండలంలో అసైన్‌మెంట్ కమిటీతో ప్రతివారమూ సమావేశాలు నిర్వహించాలని, ఇంకను అవసరమైన చోట్ల శ్మశాన వాటికలకు భూములు గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు 6(బి) ఫారంలో సంతకాలు పొందాలని సూచించారు. ఈ ప్రక్రియను మార్చి 31లోపు పూర్తి చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఇందుకు ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులకు ఎప్పటికప్పుడూ కౌంటర్ అఫడవిట్లు దాఖలు చేయాలని, కంటెంప్ట్ వరకు తీసుకు రావద్దని ఆదేశించారు. ఈ విషయంలో ఆయా రెవెన్యూ డివిజనల్ అధికారులు తగు పర్యవేక్షణ చేయాలని కోరారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్‌డిఒ మురళి, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, తహశీల్దార్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

ఆర్‌బికెల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడూ అందించి జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని జెసి తమీమ్ అన్సారీయాతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ వివిధ శాఖల ద్వారా త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో సలహా మండలి సమావేశంలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా వివిధ పంటల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారించి వారి పంటలను నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను సూచించారు. పంటల నమోదుకు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఇందులో క్షేత్రస్థాయిలో రైతులు ఏ పంట సాగు చేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు, తదితర అన్ని రకాల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా చిరుధాన్యాలను సబ్సిడీ పైన రైతులకు అందించి వాటి సాగును ప్రోత్సహించాలని అధికారులను కోరారు. అనంతరం జెసి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఈ నెల 30లోపు గ్రామాల్లోని పరిశీలించి, నివేదికలు పంపాలని సూచించారు. ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వద్దని, నిజాంగ నష్టపోయిన రైతులు గుర్తించి నివేదిక తయారు చేయాలని తెలిపారు. డిఆర్ డిఎ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 తేదీ నుంచి జిల్లా స్థాయిలో చిరుధాన్యాల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, అదే విధంగా డివిజన్ స్థాయిలోనూ నిర్వహించాలని చెప్పారు. రబీ -2023 సంబంధించి పంట నమోదు వివరాలను సామాజిక తనిఖీ ద్వారా సవరించిన తుది జాబితాను ఈ నెల 30 లోపల రైతు భరోసా కేంద్రాల యందు ప్రదర్శించాలని సహాయ వ్యవసాయ సంచాలకులను ఆదేశించారు. గ్రామానికి ఒకటి చొప్పున మంజూరైన కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను (యంత్ర సేవా కేంద్రాలు) త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ, సహాయ వ్యవసాయ సంచాలకులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు దిన్నెపాడు రవిరాజు, బోధషావలి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మునిరత్నమయ్య

ఉచిత నేత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అంధత్వ నివారణలో ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విసి పారెక్ నేత్ర వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌరవ సలహా దారులు వై.ఎస్.మునిరత్నమయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విసి పారెక్ నేత్ర వైద్య కేంద్రం కంటి ఆసుపత్రిలో 2022-23 సంవత్సరంలో అనుభవం, నైపుణ్యం కలిగిన వైద్యులచే 10 వేల సర్జరీలు నిర్వహించామని చెప్పారు. ఆర్థిక స్తోమత లేని వారికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచిత వైద్య సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 244 ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్య సేవలు అందించే సబ్ సెంటర్లు, 24 మదనపల్లి లాంటి సెంటర్లు సేవలు అందిస్తున్నాయని వివరించారు. అనంతరం మదనపల్లి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ వి.సి.పారెక్ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు ప్రేమల్ జీ పారెక్ రూ. 3 కోట్లు విరాళం అందజేశారన్నారు. ఈ మొత్తంతో ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరికరాలు సమాకుర్చడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఆర్థిక స్థోమత ఉన్న వారి నుంచి మాత్రమే వైద్య సేవలకు రుసుం తీసుకుంటున్నామని తెలిపారు. దృష్టి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేదలు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ ధనుష్, అడ్మిన్ కోటయ్య ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పురపాలక పరిధిలోని ఖాళీగా ఉన్న 14వ వార్డు వాలంటీర్ల నియామకానికి గాను ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం. జనార్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికులై, ఇంటర్మీడియట్ విద్యార్హత కల్గిన 18 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు కల్గిన నిరుద్యోగులు ఏప్రిల్ 4లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఖాళీల వివరాలను మున్సిపల్, తపాల, ఎంపిడిఒ, తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయాల నోటీసు బోర్డులలో ఉంచామని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'పోషన్ పఖ్వాడా'పై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బోయపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త శివరంజని ఆధ్వర్యంలో పోషన్ పఖ్వాడాపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు చిరుధాన్యాలు, పోషకాహారం తీసుకోవడం పట్ల అవగాహన కల్పించడమే పోషన్ పఖ్వాడా ముఖ్య ఉద్దేశమని ఎం.ఎస్.కె.విజయకుమారి, అంగన్వాడీ కార్యకర్త శివరంజని పేర్కొన్నారు. చిరుధాన్యాలను ఎంత మోతాగులో ఏ సమయంలో ఎలా తీసుకోవాలో వివరించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో ఈడిగ పాలెం అంగన్వాడి కార్యకర్త అమరావతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణాన్ని విజయవంతం చేయాలి

- ఏర్పాట్ల పురోగతిపై జెసి, టిటిడి జెఇఒ సమీక్ష

ఒంటిమిట్ట: జిల్లా, టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా ఏప్రిల్ 5న శ్రీసీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేయాలని జెసి సాయికాంత్‌వర్మ, టిటిడి జెఇఒ వీర బ్రహ్మం సంబంధితాధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక టిటిడి కల్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, కడప, బద్వేలు ఆర్‌డిఒలు ధర్మ చంద్రారెడ్డి, వెంకటరమణలతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో పనుల పురోగతిపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ శ్రీ సీతారాములవారి కల్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రము ఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ప్రణాళికా సిద్ధం చేయాలన్నారు. పనులపై ఆయా అధికారులకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 31లోగా ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని, ఏప్రిల్ 1వ తేదీ నుండి రిహార్సల్స్ చేయాల్సి ఉంటుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిటిడి ఇఒ మాట్లాడుతూ టిటిడి అధికారులు, జిల్లా లోని అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుని కల్యాణ వేదిక వద్ద సిసి కెమెరాలు, కంట్రోల్ రూమ్, బ్యారికేడ్లు, గ్యాలరీలు, విద్యుత్ ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులో మరోసారి పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు ఎఇఒ వివరించారు. ఎఎస్‌పి తుషార్ డూడీ మాట్లాడుతూ కల్యాణానికి గత ఏడాది కంటే అధికమంది బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎక్కడ భద్రతా అంశంలో రాజీపడకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం వద్ద అర్చకులు ఘనంగా పూర్ణకుంభంతో అధికారులకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణ వేదిక వద్ద జరుగుతున్నపనులను పరిశీలించారు.



మలిశెట్టి వెంకటరమణను సన్మానిస్తున్న అభిమానులు

పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ తెలియజేశారు. అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన మలిశెట్టి వెంకటరమణను శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కుల సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని బలపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ జనసేన వైపు చూస్తున్నారని అన్నారు. రాజంపేటలో జనసేన పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పోరాడి పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్తానని తెలిపారు. రాష్ట్రంలో జనసేన అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భువనగిరి పల్లె జనసేన నాయకులు కోలాటం హరి, కొండ్లోపల్లె నరసింహ పాల్గొన్నారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

నరహంతక పాలనకు చరమగీతం పాడుదాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి నరహంతక పాలనకు చరమగీతం పాడి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగలరాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'జగనాసుర రక్త చరిత్ర బహిరంగం' అనే పుస్తకాన్ని బత్యాల ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట కార్యకర్తలతో కలిసి వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న జిమ్మిక్కుల పట్ల ఆరోపిస్తూ జగన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య జరిగిన రాత్రి 3 గంటల నుంచి 4 గంటల మధ్యన అవినాష్‌రెడ్డి, నవీన్, కృష్ణమోహన్ రెడ్డి లు చరవాణి ద్వారా వైఎస్.భారతిరెడ్డి, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలతో ఏం మాట్లాడారో కాల్ డేటా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వివేకాను గంటకు పైగా చిత్రహింసలు పెట్టి అతి క్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేశారని ఆరోపించారు. గొడ్డలి వేటును గుండెపోటుగా విజయసాయిరెడ్డి చేత చెప్పించారని పేర్కొన్నారు. నిందితులను దాచిపెడుతూ తప్పుడు ట్వీట్ చేశారని ఆరోపించారు. హత్య కేసును టిడిపికి అంటగడుతూ అవినీతి విష పుత్రిక సాక్షి పత్రిక, మీడియాలో వికృత రాతలు రాయించారని పేర్కొన్నారు. హత్యలు చేయించడం, ఎదుటివారికి అంటగట్టడం జగన్ రెడ్డి నైజం అని తెలిపారు. కడప ఎంపీ సీటు కోసమే సొంత బాబాయ్‌నే హత్య చేయించారని షర్మిల సంచలన వాంగ్మూలం ఇచ్చిందని గుర్తు చేశారు. ఇలాంటి నరహంతకుల చేతుల్లో మన భవిష్యత్తు క్షేమంగా ఉంటుందా అని ప్రజలు ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక కో-ఆపరేటివ్ సొసైటీ కాలనీలోని శ్రీరామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీరామసేవా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 24 నుంచి ఏప్రిల్ 2 వరకు పది రోజులపాటు బ్రహ్మోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని చెప్పారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించామన్నారు. రోజూ ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి హోమం, పంచామృతాభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం వేళల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ నెల 30న శ్రీరామనవమి, 31న స్వామివారి కల్యాణోత్సవం, గరుడ వాహన సేవ, ఏప్రిల్ 1న స్వామివారి పట్టాభిషేకం, మడుగుతేరు రథోత్సవం, ఏప్రిల్ 2న చక్రస్నానం, ధ్వజావరోహణం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

'పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి'



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి- రాయచోటి

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ గిరీష స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఒలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) అన్ని ప్రాజెక్టుల సిడిపిఒలు, సూపర్ వైజర్ లతో కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో 3 నుంచి 5 సంవత్సరాలలోపు గుర్తించిన పోషక, సూక్ష్మ పోషక లోపాలున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి దశలవారీగా ఎదుగుదల తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచడంతోపాటు సరైన పోషకాహారాన్ని అందించి వయసుకు తగ్గ రీతిలో బరువు, ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రోత్ మానిటరింగ్ రిజిస్టర్‌లో బరువు, ఎత్తు కొలతలను నమోదు చేయడంతో పాటు సూపర్వైజర్లు అంగన్వాడీ సెంటర్లను పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లలకు పోషకాహార పదార్థాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిడిపిఒలను ఆదేశించారు. రక్తహీనతతో ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు సక్రమంగా పంపిణీ చేసి అధిగమించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లలు, గర్భిణీలు సంపూర్ణ పోషణ కింద ఇస్తున్న పౌష్టికాహారం తీసుకున్న తర్వాత వెంటనే ఏరోజుకారోజు డేటా ఎంట్రీ చేయాలన్నారు. జిల్లాలో రక్త హీనతతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గాలని స్పష్టం చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లల ఆధార్ అప్ డేట్ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు అప్పుడే బ్రెయిన్ డెవలప్మెంట్ అవుతూ ఉంటుందని వారి మీద ప్రత్యేక దృష్టి పెట్టి అక్షరాలు దిద్దించాలని సూచించారు. ఐసిడిఎస్ పరిధిలో కోర్ట్ కేసులు ఏమైనా ఉంటే వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని చెప్పారు. సమీక్షలో ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, అన్ని ప్రాజెక్టుల సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సర్పంచ్,ఉప సర్పంచులను సన్మానిస్తున్న వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి

అభివృద్ధి పథంలో కోడూరు గ్రామ పంచాయతీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి సహకారంతో కోడూరు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ సభా భవనంలో సర్పంచ్ బుడిగి శివయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన గత రెండేళ్లలో కోటి రూపాయల పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. సిసి రోడ్లు నిర్మించామని, రూ.32 లక్షల రూపాయలతో డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశామన్నారు. రూ.70 లక్షలతో వినాయక నగర్ కృష్ణ నగర్‌లో సిసి రోడ్డు, చిట్వేలి రోడ్డులో గ్రామపంచాయతీ నిధులతో చిరు వ్యాపారుల కోసం సముదాయం ఏర్పాటు చేశామని తెలిపారు. టోల్‌గేట్ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యం కోసం వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి రూ.28 లక్షల రూపాయల సొంత నిధులతో బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించారని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ కోడూరు పట్టణంలో తోపుడుబండ్ల వ్యాపారులు బుట్టలలో కూరగాయలు విక్రయించే వారికి ఏప్రిల్ నుంచి పంచాయతీ గేటు కట్టనవసరం లేదన్నారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు గేటు నిర్వాహణకు అవసరమైన నగదును స్వయంగా చెల్లిస్తున్నారని తెలిపారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అన్వర్‌బాష, అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్, నాగేంద్ర, రమేష్ ఎంపిటిసిలు లత, రవూఫ్ పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-నందలూరు

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నందలూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో స్వర్గీయ మదర్ ల్యాండ్ విక్టర్ రోవర్ క్రు అసోసియేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడా, సాంస్కృతిక పోటీలలో రాణించాలన్నారు. గత 30 సంవత్సరాలుగా స్వర్గీయ మదర్ ల్యాండ్ విక్టర్ సంస్థ అధ్యక్షుడు శ్యామ్‌రాజ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్రాజ్, ప్రభుత్వవైద్యులు వీరేంద్ర సింగ్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఏసుమణి, భీమా మునిస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పులిశాస్త్రయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు రౌఫ్ బాషా, దాస్, మాస్టర్లు, పిఇటిలు పాల్గొన్నారు.

మూడు కేంద్రాల్లో 'పది' పరీక్షలు

ప్రజాశక్తి-గాలివీడు

ఏప్రిల్ మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల ఉన్నత పాఠశాలలో 220 మంది బాలుర ఉన్నత పాఠశాలకు 180 మంది, కెజిబివి స్కూలుకు 150 మంది మొత్తం మూడు స్కూళ్లకు 550 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మండలంలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆరు ప్రయివేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు ప్రశ్న పత్రాలు ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి.

యంగ్ ఇండియా సేవలు ఆదర్శనీయం

బి.కొత్తకోట: యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులోని గార్డెన్ సిటీ ఆశ్రమంలో ఆ సంస్థ సభ్యులు తగాది మునిస్వామి స్నేహితుడు ఎస్.మహేష్ తన తండ్రి ఎస్.విశ్వనాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, యంగ్‌ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్, మునిస్వామి, శ్రీనివాసులు, అనిల్ పాల్గొన్నారు.



స్వచ్ఛ సంకల్పంపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

జగనన్న స్వచ్ఛ సంకల్పంపై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడలో జగనన్న స్వచ్ఛ సంకల్పంపై గాలివీడు మండలంలోని గాలివీడు, గోరాన్‌చెర్వు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, క్లాప్ మిత్ర, క్లాత్ మిత్రలకు ఒక రోజు సృజనా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ, చెత్త తరలింపు, నాడెప్ పిట్స్‌లో ఎరువును వేసి వెర్మీ కంపోస్టు తయారీ చేయు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒలు, పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు నందిని, శివాజి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాట ఆదాయం రూ.25 లక్షలు

ప్రజాశక్తి-కలికిరి

మండల కేంద్రం కలికిరిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్, ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, టి.ఉదయ్ కుమార్, ఇఒఆర్‌డి, అబ్దుల్ కలాంఆజాద్ ఆధ్వర్యంలో వారపుసంత, బహిరంగ వేలంను నిర్వహించారు. కార్యక్రమానికి మదనపల్లి డిఎల్‌పిఒ జయకుమారి, ఎంపిడిఒ గంగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి గాను వారపు సంత, దినసరి కూరగాయలు మార్కెట్, ప్రయివేట్ ప్రభుత్వ బస్టాండ్, జంతువదశాల, మాంసపు అంగళ్లకు సంబంధించి వ్యాపారస్తులచే బహిరంగ వేలం నిర్వహించామని తెలిపారు. వారపు సంతకు కె.అశోక్‌కుమార్ రెడ్డి రూ.15లక్షలు, దినసరి కూరగాయల మార్కెట్ రూ.2.11లక్షలు, ప్రయివేట్ బస్టాండ్ ఎన్.రియాజ్ బాషా రూ.3.10 లక్షలకు దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి రూ.25లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు, అధికారులు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, రాజంపేట

O.S.No: 186/2022

టి.హైమావతి భర్త సురేష్ రెడ్డి, సాయినగర్, రాజంపేట అన్నమయ్య డిస్ట్రిక్ట్.

...వాది

పి.పార్వతి భర్త నరసింహులు, ఉస్మాన్ నగర్, ప్రస్తుతం డోర్ నెంబర్ 8-1/B5, మేడ పైన, సాయినగర్, రాజంపేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా (కడప డిస్ట్రిక్).

...ప్రతివాది

పైన తెలిపిన వాది, ప్రతివాది అయిన నీపై ప్రోనోట్ బాకీ వసూలు నిమిత్తం పైకోర్టులో పై దావా దాఖలు చేసి ఉన్నాడు, నీకు ఎలాంటి ఆక్షేమంలో ఉన్న ఎడల 28-03-2023 తేదీన ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

జి.సురేంద్ర
అడ్వకేట్,
రాజంపేట.

'క్షయ' రహిత సమాజం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి-కలకడ

చేయి చేయి కలిపి క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దామని పిహెచ్‌సి వైద్యాధికారి ఎంవి.కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడు వారాలుగా దగ్గు తగ్గకపోవడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి రావటం, ఆకలి మందగించడం దగ్గినప్పుడు తేడమ లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా గుర్తించవచ్చని అన్నారు. గళ్ళ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చని తెలిపారు. క్షయ వ్యాధికి ఆరు మాసాలు చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని అన్నారు. చేయి చేయి కలుపుదాం టిబిని తరిమికొడదాం అనే నినాదములతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, సుబ్బరత్నమ్మ, ముజీబ్ భాష బి.రెడ్డమ్మ, వాణి, జేమల్‌అహమ్మద్, షేరీఫ్ బాషా, భారతమ్మ, ఆశాకార్యకర్తలు, గురు శాంత, రమణమ్మ, పార్వతి ,రేష్మ బేగం, అలివేలు, మంగబాయ్ పాల్గొన్నారు. **కంభంవారిపల్లి :** మండలంలోని గర్నిమిట్ట, జిల్లేలమంద, గ్యారంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యా అధికారులు డాక్టర్ శ్యామల, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య సిబ్బందితో క్షయవ్యాధిని అంతం చేసేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డాట్స్ పద్ధతిలో మందులు అందజేయడంతోపాటు పోషకాహారం కొరకు నెలకు రూ.500 వారి ఖాతాలో వేయడం జరుగుతుందున్నారు. టిబి ముక్త్ భారత్‌లో భాగంగా క్షయమిత్ర దాతల ద్వారా రోగులను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణమ్మ, సూపర్వైజర్ పురుషోత్తం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ సందర్భంగా సిహెచ్‌సి తంబళ్లపల్లె లో టిబి వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. పట్టణంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్ఎస్. పావని, దంత వైద్యులు డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, హెడ్ నర్స్, టిబి సూపర్వైజర్ రామకృష్ణ, టిబి ల్యాబ్ టెక్నీషియన్ యాదగిరిఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** క్షయవ్యాధిపై భయం వద్దు.. చికిత్స చేయించుకోవడం వలన మనిషి ఆరోగ్యం ఉంటారని స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం అన్నారు. అంతర్జాతీయ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి నుంచి గాంధీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి గళ్ల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం దాతల సహకారంతో పదిమంది క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సోని, హర్షిత రెడ్డి, శ్రీలక్ష్మి, సనా, కిరణ్మయి, సూపర్వైజర్ నాగిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** క్షయ రహిత సమాజం తమ లక్ష్యమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్



తంబళ్లపల్లి : టిబిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

సభ్యులు డాక్టర్ తిప్పారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మి, ఆర్ఎంఒ డాక్టర్ దివాకర్, ఆరోగ్యవరం డైరెక్టర్ డాక్టర్ వెస్లీ పేర్కొన్నారు. క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మదనపల్లి టిబి విభాగం, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్, మహతి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి సంత మీదుగా ఎంఎల్ఎల్ ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. 2025 లోపు క్షయను నిర్మూలించాలంటే అందరికీ అవగాహన అవసరమని తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి ఇండియన్ మెడికల్ అసోషయేషన్ వైద్యులు, పాల్ దవికుమార్, శ్రీధర్, భక్తవచలం, ఆశా నీరజ, పండురంగయ్య, రిచర్డ్, శీలా వెస్లీ, వనజ కుమారి, తరుణ్, సునీత, మహతి కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్యవరం నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి :** మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిపిఎంఒ, డాక్టర్ లోకవర్ధన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలనే మన లక్ష్యం అని డాక్టర్ లోక్‌వర్ధన్ అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** క్షయ రహిత సమాజం తమ లక్ష్యమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ తిప్పారెడ్డి, డిప్యూటీ డిఎంఎచ్ఒ డాక్టర్ లక్ష్మి, ఆర్ఎంఒ డాక్టర్ దివాకర్, ఆరోగ్యవరం డైరెక్టర్ డాక్టర్ వెస్లీ పేర్కొన్నారు. క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మదనపల్లి టిబి విభాగం, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్, మహతి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి సంత మీదుగా ఎంఎల్ఎల్ ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. 2025 లోపు క్షయను అంతమొందించాలంటే అందరికీ అవగాహన అవసరమని తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి ఇండియన్ మెడికల్ అసోషయేషన్ వైద్యులు, పాల్ దవికుమార్ , శ్రీధర్, భక్తవచలం, ఆశా నీరజ, పండురంగయ్య, రిచర్డ్, శీలా వెస్లీ, వనజ కుమారి, తరుణ్ , సునీత, మహతి కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్యవరం నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి :** మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిపిఎంఒ, డాక్టర్ లోకవర్ధన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలనే మన లక్ష్యం అని డాక్టర్ లోక్‌వర్ధన్ అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సాయం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

పరిశ్రమలను స్థాపించాలనుకునే నిజమైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ గిరీష జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీకి సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23ను పక్కాగా అమలు చేయాలని, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధి కల్పన పెరుగుతుందన్నారు. శుక్రవారం 11వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విధానం 2015-20, 2020-23, ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం, సూక్ష్మ చిన్న సంస్థలు-క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, పారిశ్రామిక పార్కుల్లో ప్లాట్ల కేటాయింపు, పథకాల కింద ప్రోత్సాహకాలను, ఆర్థిక సాయం అందించి పారిశ్రామిక వృద్ధిని పెంచాలన్నారు. కమిటీ సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్, ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు పెట్టుబడి రాయితీ, పారిశ్రామిక అభివృద్ధి విధానం 2015-20, 2020-23లోని పావలా వడ్డీ పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, సులభతర వ్యాపారం, సూక్ష్మ చిన్న సంస్థలు-క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి అజెండాలపై చర్చించారు. 1463 ధరఖాస్తులకు గాను 1412 ఆమోదించబడ్డాయని కమిటీ కలెక్టర్‌కు తెలిపింది. జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23 వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం కింద పెట్టుబడి రాయితీకి సంబంధించి రూ.1,44,46,804 రూపాయల



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

మొత్తానికి 12 ధరఖాస్తులు ఆమోదించబడ్డాయని, పారిశ్రామిక అభివృద్ధి విధానం 2015-20 కింద పావలా వడ్డీ పథకానికి సంబంధించి, రూ.3,03,192లు మొత్తానికి నాలుగు ధరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23 లోని పావలా వడ్డీ పథకం సంబంధించి, రూ.1,35,641లు మొత్తానికి మూడు ధరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. సమావేశంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, వివిధ శాఖల అధికారులు, డిఐఎ, సిక్కి కో-ఆర్డినేటర్లు అన్నమయ్య , చిత్తూరు జిల్లాలకు ఫాప్సియా కో-ఆర్డినేటర్ మధుబాబు పాల్గొన్నారు.

దేవాలయ భూముల ఆక్రమణపై విచారణ : ఇఒ



ఆలయ అర్చకులతో ఇఒ విశ్వనాథం

ప్రజాశక్తి-చిట్వేలు

దేవాలయాల భూముల ఆక్రమణపై విచారణ జరిపిస్తామని జిల్లా దేవాదాయశాఖ ఇఒ విశ్వనాథం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మట్లి రాజుల కాలం నాటి అతి పురాతనమైన సోమేశ్వర స్వామి దేవాలయం, వీరభద్ర స్వామి దేవాలయం, వరదరాజుల స్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల భూములను వాటి స్థితిగతులను తెలుసుకునేందుకు ఆయా దేవాలయాల పర్యవేక్షకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విలువైన భూములు అదృశ్యమయ్యాయని అన్నారు. దేవాలయాల చుట్టూ ఉండే మాడవీధులు సైతం నిర్మాణాలు చేపట్టారని అన్నారు. వీటిపై స్థానిక తహశీల్దార్‌ను కలిసి సర్వే చేయించి పూర్తిస్థాయిలో విచారణ జరుపు తామని అన్నారు. దేవాలయాల భూములు కౌలుకు తీసుకున్న వారి సమయం ముగియడంతో తిరిగి దండోరా వేయించి ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆ భూముల రేటు కేటాయించి తిరిగి ఇస్తామని చెప్పారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు అన్ని దేవాలయాలకు పదుల సంఖ్యలో ఎకరాలు పొలాలు ఉండేవని అవి రాను రాను అదృశ్యం అవుతూ దేవాలయాలకు రెండు, మూడేకరాలు మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటిలో మట్లి రాజులు ధూప దీప నైవేద్యాలకు గుడి నిర్మాణ సమయంలోనే భూములు కేటాయించారని అన్నారు. దేవాలయాల విశిష్టత గురించి పండితులు సతీష్‌స్వామి, అరవిందస్వాములను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి : కాంగ్రెస్

కడప: ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మాను కోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబు తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరి స్తున్నందుకు నిరసనగా శుక్రవారం సాయంత్రం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యదార్థవాది లోక విరోధి అన్న చందంగా రాహుల్ గాంధీ యదార్ధాలు మాట్లాడుతుంటే ప్రధాని నరేంద్ర మోడీకి నచ్చడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షగట్టి రాహుల్ గాంధీపై కేసులు బనాయించిందన్నారు. ప్రజల్లో రాహుల్‌గాంధీకి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే కుట్ర రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, పిసిసి డెలిగేట్స్ బండి జకరయ్య, సత్తార్, యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్ లక్ష్మయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం విజయభాస్కర్, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్యామలాదేవి, నగర అధ్యక్షురాలు లావణ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు బాబు, శ్రీరాములు, కృష్ణమూర్తి, జయమ్మ, కణతల ప్రసాద్, సాంబశివుడు, వంశి, ఖయ్యూం, పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకులు అరెస్టు : రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించడాన్ని నిరసిస్తూ రహదారుల దిబ్బంధం కార్యక్రమానికి బయలు దేరుతున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరు మలేష్, ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్ తదితర యూత్ కాంగ్రెస్ నేతలను శుక్రవారం చింతకొమ్మదిన్నె ఎస్ఐ అరుణ్ రెడ్డి అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు


నేడు మహిళా క్రికెటర్లకు శిక్షణ

కడప : క్రికెట్‌లో మహిళలకు శిక్షణ, మూడేళ్లపాటు స్కాలర్ షిప్ ఇచ్చేందుకు గాను ఈనెల 25న కడపలోని వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, హెచ్‌సిఎ సభ్యులు మసూద్‌బాష పేర్కొన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భారత క్రికెట్ దిగ్గజాలు రవి శాస్త్రి, బి. అరుణ్, ఆర్. శ్రీధర్ నేతృత్వంలో హిందుస్థాన్ యూనివర్ లిమిటెడ్ సంస్థతో జతకట్టి బియాండ్ అనే శిక్షణ శిబిరానికి 25 మంది ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మూడు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారుణులు ఈనెల 25న ఉదయం 8:15 గంటలకు వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియానికి చేరుకోవాలని వారు తెలిపారు. ఎంపిక పోటీలో పాల్గొనదలచిన వారు తమ క్రికెట్ యూనిఫాం తో పాటు ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు.

సూరత్ కోర్టు తీర్పు దురదృష్టకరం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయమై పైకోర్టుకు అప్పీల్‌కు పోనున్నట్లు తెలిపారు. పై కోర్టులో శిక్ష రద్దు అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తీర్పు మరుసటి రోజే లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అనర్హత సర్క్యులర్ పంపడం అన్యాయమన్నారు. ఇది రాహుల్ గాంధీపై కక్ష్య సాధింపు చర్యగా ఆయన పేర్కొన్నారు.



విద్యా సామగ్రి అందజేస్తున్న వెంకటరమణ

విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు అలవాడాలని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరు వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్లో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు చదువు-సంస్కారం, మానవతా విలువలు అనే అంశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి పది ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. సంస్కారం లేని చదువు వాసన లేని పువ్వు వంటిదని విద్యార్థులు వినయ విధేయతలతో మెలగాలని సూచించారు. 2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 95 శాతం పైన మార్పులు పొందిన వారికి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలోరూ రూ.5 వేలు నగదు పారితోషికం, ప్రశంసా పత్రాలను అందిస్తాని తెలిపారు. కార్యక్రమంలో లయన్‌అబ్దుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీధర్‌రావు

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలం లోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎం లకు ఎంపిడిఒ శ్రీధర్‌రావు మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ నిర్మలదేవి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి ఒకరికీ తెలపాలన్నారు. అత్యవసర సమయంలో మాత్రమే బయటికి రావాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **వాల్మీకిపురం :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం, మత్తునిద్ర, ఫిట్స్, అపస్మారకస్థితి కలిగి ఉండడం వడదెబ్బ లక్షణాలుగా గుర్తించి వెంటనే వైద్య చికిత్సలు పొందాలన్నారు. వడదెబ్బ బారిన పడిన వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి వెంటనే వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. సీజనల్‌గా వచ్చే పుచ్చకాయలు, కొబ్బరి బోండాం, తాటి ముంజలు, పండ్ల రసాల లాంటివి తీసుకోవాలని సూచించారు. అధికారులు, కార్యదర్శులు తీసుకుంటున్న చర్యలపై నివేదికలు తయారు చేసి ప్రతి రోజు మండల తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. **ములకలచెరువు :** ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు ఉఉ పాటించాలని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండేలా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై విఆర్ఒలు, కార్యదర్శులు, పలుశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎవరైన వడదెబ్బకు గురైనట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. సమస్యలపై సచివాలయలకు వచ్చే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆశ్వని, ఇఒఆర్‌డి జవహర్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

విద్యార్థి దశ నుంచి బాగా కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. శుక్రవారం మోడల్ స్కూల్లో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల విధానం గురించి, పరీక్షలు ఎలా ఎదుర్కోవాలి, మంచి మార్కులు సాధించే విధానంపై సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. పరీక్షలంటే భయపడకుండా కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు.ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పాఠశాలకు, విద్యార్థులకు మంచి పేరు తీసుక రావాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళినాయక్, భారతి, శ్రీనివాసులు, ప్రసాద్ అరుణ్‌కుమారి, శ్రీకళ, సుధీర్‌కుమార్, సోమ శేఖర్‌నాయక్, రసూల్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు. **పుల్లంపేట:** మండల పరిధి లోని పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులు టివిలకు, సెల్‌పోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరాలంటే కష్టపడి చదవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.కృష్ణవేణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సరస్వతి పూజను నిర్వహించి, విద్యార్థులకు హాల్ టికెట్లను, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధవటం రెడ్డి ప్రసాద్, ముప్పల శివశంకర్ రాజు, గంగనపల్లి వెంకటరమణ, సుజిత, భారతి, లక్కాకుల శ్రీనివాసులు, నూకల చంద్రకుమార్ పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లి : నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

క్రైం కార్నర్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10 వేలు జరిమానా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మదనపల్లి కోర్టులో జడ్జి పది వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 19వ తేదీన పిట్టావాండ్లపల్లి వద్ద స్థానిక ఎస్ఐ ఫాతిమా సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో తిరుపతికి చెందిన యుగంధర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ రావడం జరిగిందన్నారు. వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ బ్రీత్ అనలైజర్ ద్వారా పరిశీలించి మద్యం సేవించినట్లు ధృవీకరించడంతో అతనిపై కేసు నమోదు చేయడం చేసి కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు. ఈనెల 24న మదనపల్లి కోర్టులో న్యాయవాది విచారణ జరిపి మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10వేలు చలానా రూపంలో భారీ జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉత్తర్వుల మేరకు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు, భారీ స్థాయిలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని పోలీసులు హెచ్చరించారు.